ISSN : 2277 - 7881 : Peer Reviewed & Refereed International Journal
IJMER, Volume 9, Issue 6 (7), June - 2020
Impact Factor : 6.514, IC Value : 5.16, ISI Value : 2.286

# International Journal of Multidisciplinary Educational Research

(Social Sciences, Humanities, Commerce & Management, Engineering & Technology, Medicine, Sciences, Art & Development Studies, Law)

"It Nourishes and Enhances Wisdom - A Boon of Study"

## International Telugu Webinar

**Dr. S Divija Devi**
Convenor

Organized by

**DODLA KOUSALYAMMA GOVERNMENT COLLEGE FOR WOMEN**
Nellore, Andhra Pradesh - 524003
Autonomous College, College with Potential For Excellence
Re-accredited with 'A' Grade by NAAC



*Editor-in-Chief*

**Prof. Dr. Victor Babu Koppula**
M.A.,M.A., M.Phil.,PDF,D.Litt

49. జానపదుల సాంఘికాధారాలు - ఆరోగ్య రహస్యాలు 250
M. Ramalakshmi

50. భారతీయ సంస్కృతి - అహింసాస్వరూపం 258
డా. ఎస్.ఎల్.వి. ఉమామహేశ్వరరావు

51. ఆదర్శనీయం బారిష్టర్ పార్వతీశం 263
పరుమల భరత్

52. భారతీయ సంస్కృతీ సాదానికి పునాది - షోడశ సంస్కారములు 266
డా.విన్నా నరసింహస్వామి

53. అనివార్యమైన మహాభారత యుద్ధం 272
Dr. R.HAREENA KALAA

54. అన్నమయ్య కాలంనాటి సాంఘిక పరిస్థితులు 276
డా॥ రాచపాలెం పురంధీశ్వరి

55. భారతీయ సంస్కృతి - అనువాద సాహిత్యం 281
డా.కె. జ్యోతిలక్ష్మి,

56. జానపద కళలు - సంస్కృతికి ప్రతిరూపాలు 288
డా॥ డి.మస్తానమ్మ

57. తెలంగాణా బంజారా తీజ్ పండుగ గెయాలు - ఒక పరిశీలన 294
అజ్మీర సుజాత

58. తెలుగుసాహిత్యంలో "గురుదక్షిణ" 298
డా॥ గుమ్మనూరు ఉషారాణి

59. హరవిలాసం - సంస్కృతి, సంప్రదాయాలు 305
డా॥ దోమల ధాత్రికుమారి,

60. డా॥ బొర్రా గోవర్థన్ బౌద్ధ సాహిత్యం - పరిశీలన 311
ఎలగొండ రాములు

61. ఆదివాసీల అస్తిత్వం సాంస్కృతిక పోరాటం 317
నందిగామ నిర్మలకుమారి

62. తిరుప్పావై లో తెలుగు సంస్కృతి పరిమళాలు 321
డా. ఎస్. దివిజాదేవి,

63. శకుంతలోపాఖ్యానం - భారతీయ సంస్కృతి 326
డా॥ డి. ప్రవీణ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

# శకుంతలోపాఖ్యానం – భారతీయ సంస్కృతి

డా॥ డి. ప్రవీణ
అసిస్టెంట్ ప్రొఫెసర్
తెలుగు విభాగం
డా॥ వి.ఎస్. కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల
విశాఖపట్నం

నేటి మానవుని జీవితం నిన్న మొన్నటి మానవ చరిత్ర ఆధారంగా నడుస్తుంది. తన గత చరిత్రను పురాతన వైభవాన్ని విస్మరించిన జాతి ప్రగతి పథం వైపు నడవనూ లేదు. అలాగే తిరోగతి పథాన్నుంచి తప్పించుకోనూ లేదు. ప్రాచీన భారతీయుల సంస్కృతికి చక్కని అక్షర ప్రతిరూపమే మన ప్రాచీన సాహిత్యం.

సంస్కృతి శబ్దానికి సంస్కారము, నాగరికత అన్న అర్థాలను నిఘంటువులు చెబుతున్నాయి. సంస్కృతిని భావమని, నాగరికతను అభివ్యక్తి అని సుప్రసన్న భావించారు (భావుక సీమపుట 4) నిజానికి ఆధ్యాత్మిక ఎదుగుదలను సంస్కృతిగాను భౌతికమైన ఎదుగుదలను నాగరికతగా చెప్పవచ్చు. సంస్కృతి నాగరికతలు జీవన అనుభవంలోనుంచి పుట్టుకు వచ్చినవే. భావం మనస్సు నుండి పుట్టేది. ఇది నిరంతర పరివర్తనశీలమైనవి. దేశకాల ప్రాంతాలవలను అనేక పరిణామాలు వస్తాయి. సంస్కృతి అంతర్గతంగా ఉన్న భావం ఆధారంగా రూపొందేదని తెలుస్తుంది. అందుకే ఆధ్యాత్మికమైన ఎదుగుదలను సంస్కృతిగాను, భౌతికమైన ఎదుగుదలను నాగరికతగాను చెప్పవచ్చు.

మన భారతీయ సంస్కృతి అంతా భారతీయ వాఙ్మయ మణిహారంలో ప్రతిబింబిస్తుంది. ఆదర్శమైన వ్యక్తి ఎలా ఉండాలి? ఆ వ్యక్తికి సమాజంలో అనేక సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి? ఎలా పరిష్కరించుకోవాలి? మానవ జీవితానికి ధ్యేయమేమిటి? దాన్ని అతడెలా మంచి మార్గంలో సాధించుకోవచ్చు? లక్ష్యసిద్ధి ఎలా కలుగుతుంది? ఇలాంటి అంశాలను మన సాహిత్యం ప్రస్తావించి పరిష్కారాలను అందిస్తున్నది.

నన్నయ రచించిన శ్రీమదాంధ్ర మహాభారతంలోని శకుంతలోపాఖ్యానంలో భారతీయ సంస్కృతిని చర్చించే ప్రయత్నమిది.

కణ్వ మహర్షి శకుంతలతో దుష్యంతుని వద్దకు వెళ్ళమని ఈ విధంగా చెబుతాడు.

"ఎట్టి సాధ్వులకును బుట్టిన యిండ్లను
బెద్దకాల మునికి తద్ద తగదు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

పతులకడన యునికి సతులకు ధర్మువు
సతులకేడు గడయుగ బతుల చూవె"     - ఆంధ్ర.ఆది.చతు, పద్యం 66

అంటూ ఎటువంటి పతివ్రతలకైనా పుట్టినిళ్ళలో ఎక్కువకాలం ఉండడం మంచిది కాదని భారతీయ సంస్కృతి ప్రకారం భార్యలకు భర్తలే సర్వరక్షకులని తెలిపి, దుష్యంతుని దగ్గరకు శకుంతలను పంపుతాడు.

కానీ దుష్యంతుడు "నేను నిన్నెరుగను, అనుచితములు మాట్లాడక, వచ్చిన చోటికే వెళ్లు అని ఆమెను తిరస్కరిస్తాడు.

<u>ధర్మనిష్ఠ :</u>

ధర్మమనే పదానికి వ్యవహారంలో అనేకార్థాలు చెప్పాల్సి వస్తుంది. ప్రకరణాన్ని బట్టి అర్థభేదం సంభవిస్తుంది. ఇక్కడ లోక వ్యవస్థ దెబ్బతినకుండా ప్రతివాడు అనుసరించాల్సిన సామాన్య నియమము అనే అర్థం చెప్పుకుంటే సరిపోతుంది. ఇప్పుడే ధర్మం ఆచరించాల్సిన పనేముంది? ఎప్పుడో వృద్ధాప్యంలో చూద్దాంలే అనుకుంటారు కొందరు. కానీ అది పొరపాటు.

శకుంతల దుష్యంతునికి ధర్మప్రబోధం చేస్తుంది.

"విమల యశో నిధీ! పురుషవృత్త మెఱుంగు చునుందుఁజూవెవే
దములును బంచభూతములు ధర్మువుసంధ్యలు నంతరాత్మయున్
యముదును జంద్రసూర్యులు నహంబును రాత్రియు నన్మహాపదా
ర్థములివి యుండగా నరుదు దక్కొన నేర్చునె తన్ను మ్రుచ్చిలన్"

అంటూ నిర్మలమైన కీర్తికి నిధివంటి వాడవైన దుష్యంతుడా! వేదాలు, పంచభూతాలు, ధర్మం, ఉభయ సంధ్యలు, హృదయం, యముడు, చంద్రసూర్యులు, పగలు, రాత్రి అనే మహాపదార్థాలు నరుల వర్తనాన్ని ఎప్పుడూ గమనిస్తూనే ఉంటాయి, అని దుష్యంతునిలోని ధర్మతత్పరతకు ప్రేరణ కలిగించిన ప్రయత్నం చేస్తుంది.

<u>భార్యా విశిష్టత :</u>

అలాగే ఆమె భారతీయ సంస్కృతిలో భార్యస్థానాన్ని తెలుపుతుంది.

"సతియును గుణవతియుఁ బ్రజా
వతియు ననువ్రతయునైన వనిత నవజ్ఞా
న్వితదృష్టిఁ జూచునతి దు
ర్మతి కి హముంబరముఁ గలదె మతి ఁబరికింపన్" - ఆంధ్రమహా, ఆది.చతు. పద్మం 82

~ 2 ~

అనగా సతి, గుణవతి, సంతానవతి అనుకూలవతి అయిన భార్యను అవమానించు దుర్బుద్ధికి ఇహపర సుఖాలుండవు అంటుంది.

గృహస్థాశ్రమ ధర్మం నాలుగు బలమైన స్థంబాల మీద నిలబడుతుంది. ఆ నాలుగు స్థంబాలు 1) యజమానుడు (భర్త, గృహస్థుడు) 2) కులపతి 3) సంతానం 4) సత్యం.

ఈ నాలిగింటిపైన గృహస్థాశ్రమధర్మం నిలుస్తుంది అంటూ ధార్మికోపన్యాసం చేస్తుంది.

"ధర్మార్థ కామసాధనకుపకరణం..." అంటూ ధర్మార్థకామాలు అనే పురుషార్థాలు సాధించడానికి సాధనము, గృహనీతి అనే విద్యకు నెలవైనదీ, హృదయానందం కలిగించేది భార్య అంటూ భార్య విశిష్టతను తెలుపుతుంది. నూరు మంది కంటే ఒక సత్యవాక్యం మంచిది. ఒక త్రాసుతో వేయి అశ్వమేధయాగాల ఫలాన్ని ఒక వైపునా ఒక సత్యాన్ని రెండోవైపునా ఉంచి తూస్తే, బరువు సత్యం వైపే ముల్లు వంగుతుంది. తీర్థాలన్నింటినీ సేవించడం, వేదాలన్నింటినీ అధ్యయనం చేయడం అనేవి సత్యంతో సాటిరావు అని ధర్మం బాగా తెలిసిన ఋషులు ఎల్లప్పుడు అన్ని ధర్మాలకంటే సత్యమే గొప్పదని అంటారు. దీన్ని గమనించమని శకుంతల దుష్యంతునికి నిర్దేశించింది.

**<u>మనో నిగ్రహం :</u>**

మనస్సును నిగ్రహించని వారు సమాజంలో వచ్చే ఒడుదుడుకుల్ని తట్టుకోలేరు. మనస్సును నిగ్రహించిన వారి ప్రవృత్తి లోకానికి ఉద్వేగం కలిగించదు. వారికి హర్షం, కోపం, భయం, ఉద్వేగం ఇలాంటివి ఏవీ ఉండవు.

**<u>పుత్ర ప్రాశస్త్యం :</u>**

పురుషుడు తన భార్య యందు ప్రవేశించి పుత్రునిగా పుడతాడని, పుత్రుడు పున్నామ నరకం నుండి రక్షిస్తాడని దీపం నుండి మరొక దీపము పుట్టినట్లు శరీరం నుండి కుమారుడు పుడతాడని తెలుపుతూ-

"పుత్రగాత్ర పరిష్వంగ సుఖంబు సేకొనుము" అంటూ ముక్తాహారాలు, పచ్చకర్పూరం, మంచి గంధం, వెన్నెల చల్లదనం కంటే పుత్రుని కౌగిలించుకోవడం వలన అధిక సుఖం కలుగుతుందని తెలుపుతుంది.

**<u>సత్యవాక్యపాలన :</u>**

శకుంతల సత్యవాక్య విశిష్టతను ఇలా చెబుతుంది.

*"నుతజల పూరితంబులగు నూతులు నూతిటికంటె సూనృత*
*వ్రత! యొక బావిమేలు మఱి బావులు నూతిటికంటె నొక్కస*

~ 3 ~